# బోనస్ అంటే బోగస్

- ◆ ధాన్యం తరలింపులో అధికార పార్టీ అలసత్వం
- ◆ చివరి గింజ కొనే వరకు రైతుల పక్షాన పోరాడుతాం
- ◆ మహిళా రైతులని ఓదార్చిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**ఖిల్లాగణపురం మే 27, ప్రభాతవార్త:** సన్న వరి ధాన్యానికి బోగస్ పుట్టి బోగస్ అని తేలిపోయింది ధాన్యం తరలింపులో అధికారులు అధికార పార్టీ అలసత్వం వహిస్తోందని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉప్పరిపల్లి మానాజీపేట మల్కాపూర్ గట్టుకడిపల్లి గ్రామాలలో ఉన్న వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న వరి ధాన్యానికి కింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని ప్రగల్భాలు పలికి అధికార కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందన్నారు. వరి ధాన్యం తరలించే విధానంలో అధికార పార్టీ అలసత్వం వహిస్తుందని రైతులను హరిగోశపెడుతోందని రైతుల బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాకుండా ఉందన్నారు. ధాన్యం తరలింపుకు ట్రాన్స్పోర్ట్ లారీలు లేక రైతులే తమ సొంత ట్రాక్టర్లో స్టాక్ పాయింట్లకు తరలించిన కూడా రైస్ మిల్లర్లు గోదాం యజమానులు ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవడం లేదని దీంతో రోజుల తరబడి ట్రాన్స్పోర్ట్ యజమానులు రైతులు గోదాముల దగ్గర పడిగాపులు కాస్తున్నారు అని విమర్శించారు. మరోవైపు



గట్టుకాడపల్లి గ్రామంలో వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి

రైస్ మిల్లర్లు గోదాం యజమానులు తమ కాంటా వద్ద తూకంలో మోసం చేస్తున్నారని ధాన్యంలో పదుల సంఖ్యలో బస్తాలను తరుగు రూపంలో తగ్గించి రైతులకు తీరని నష్టాన్ని చేస్తున్నారని దీంతో రైతులు ప్రశ్నిస్తే తమ ధాన్యాన్ని తీసుకొని వెళ్ళిపొమ్మని గోదాములయజమానులు బెదిరిస్తున్నారని చెప్పారు సంబంధిత కలెక్టర్ రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణజరిపి రైతులకు తూకంవిషయంలో న్యాయం జరిపించాలని అలాగే అకాల వర్షాలతో పాటు వర్షాకాలం కూడా దగ్గర పడుతోందని రైతుల ధాన్యం కల్లాలలో తడిసి ముద్దయిపోతుందని తడిసిన వరి ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసే విధంగా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. ధాన్యం తరలింపులో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని పెద్ద ఎత్తున రైతులను కూడగట్టి ఎక్కడికక్కడ ధర్నాలు చేపడతామన్నారు. -మిగతా4లో..

# తడిసిన ప్రతి గింజలు కొనుగోలు చేయాలి

- ● ప్రశ్నించే గోతుకనై ప్రజల పక్షాన పోరాడుతాం..
- ● పోలీసులు లేకుండా కల్లాల కాడికి రండి..
- ● ప్రజాపాలన కాదు పోలీస్ పాలనా ...
- ● ధాన్యాన్ని విక్రాయించడానికి ధర్నాలా..!
- ● బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**వంగూరు, మే 27 ప్రభాతవార్త:** అకాల వర్షానికి తడిసి ముద్దైన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయకపోతే ఊరుకునేది లేదని, రైతుల పక్షాన పోరాడి ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగడతామని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం వంగూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు మహా ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, అచ్చంపేట ఇన్‌చార్జ్ మర్రి జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, గోలి శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మర్రి జనార్దన్ రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టేందుకు ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే గొంతుకమై పోరాడి రైతులకు అండగా నిలబడతామని వారు పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలను విక్రయించుకునేందుకు వీలు లేకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తూ కొత్త కొత్త నిబంధనలను పెట్టడంతో కళ్ళల్లో ఉన్న ధాన్యం ఇటీవల కురిసిన వర్షానికి తడిసి ముద్ద కావడంతో రైతన్న కంఠ కన్నీరు కారుతుందని కనికరం లేని ప్రభుత్వం తడిసి ముద్దయిన ధాన్యాన్ని చూడడానికి రైతన్నను పరామర్శించడానికి పోయిన దాఖలాలు లేవని వారు విమర్శించారు. ప్రజాపాలనాని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కల్లాల కాడికి పోలీసులు లేకుండా రాగలరా మీరు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటే కష్టాలు.. కష్టాలు అంటే కాంగ్రెస్ అని రైతన్న పండించిన పంటను విక్రయించడానికి మండు ఎండల్లో పడికాపులు కావలసిన పరిస్థితిని తీసుకొచ్చిన -మిగతా4లో..

# కురిసిన వర్షం.. తడిసిన ధాన్యం

## రైతుల పంట కొనుగోలుపై సోయిలేని ప్రభుత్వం

- ◆ కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి
- ◆ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శ
- ◆ హస్నాపూర్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



హస్నాపూర్ రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్, మే 27, ప్రభాతవార్త :** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల సంక్షేమంపై చిత్తశుద్ధిలేదని, రైతులు పండించిన పంటలపై ప్రభుత్వానికి సోయిలేదని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం భూత్పూర్ మండలంలోని పలు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే ఆల ఇతర బీఆర్ఎస్ నాయకులు పర్యటించారు. గడిచిన రెండు, మూడ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు కల్లాల వద్ద ఆరబోసుకున్న వరి కుప్పలు, ధాన్యాన్ని ఈ సందర్భంగా వారు పరిశీలించారు. మండలంలోని హస్నాపూర్‌లో బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షం వల్ల రైతుల వరిపంట, ధాన్యం కుప్పలు నీట మునగడం, కల్లాల వద్ద తడిసిన ధాన్యాన్ని మాజీ ఎమ్మెల్యే పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. వరి రైతులను కలిసి వారి సాధక బాదకాలను ఆల అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా ఆల మాట్లాడుతూ పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు వర్షాలకు పంట నీట మునిగి, వరికుప్పలు తడిసి మద్దవుతున్నాయని అన్నారు. సకాలంలో గన్నీ బ్యాగులు సరఫరా చేయకపోవడం, పంటను వెంటనే కొనుగోలు చేయకపోవడం వల్లే రైతులకీ దుర్భర దుస్థితి నెలకొందని ఆరోపించారు. ఒక గ్రామంలో వరి ఎంత సాగైంది.. ఎంత దిగుబడి వచ్చింది.. ఎన్ని కొనుగోలు కేంద్రాల నేర్పాటు చేయాలన్న సోయి లేకపోయిందని మాజీ ఎమ్మెల్యే ఆల ఎద్దేవా చేశారు. ఐకెపి నిర్వహకులు అమాయక రైతుల



హస్నాపూర్‌లో నీట మునిగిన వరిధాన్యం కుప్పలు

నుంచి బస్తాకు అదనంగా రు.15లు ముక్కుపిండి వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వారం రోజుల్లో రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆల డిమాండ్ చేశారు. ఆల వెంటపార్టీ మండల అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు నాయకులు మనెమోని సత్యనారాయణ, సత్తూర్ నారాయణ గౌడ్, టిమురళిధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, మొహ్మద్ సాధిక్, బోల వెంకట్రాములు, బోల కృష్ణయ్య, హస్నాపూర్ ఉప సర్పంచి సాయిరాం, బోయిని కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## అర్ధరాత్రి భారీ వర్షం

- ● మార్కెట్ యార్డులో తడిసి ముద్దయిన ధాన్యం
- ● కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డిఎస్ఓ శ్రీనివాస్

**నవాబుపేట, మే 27 ప్రభాతవార్త:** మంగళ వారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి పోయింది. మండల వ్యాప్తంగా లోకి రేవు, లింగంపల్లి, గురుకుంట, కొల్లూరు, చౌడూరు, కాకర్లపాడు కారుకొండ కొనుగోలు కేంద్రాల్లో అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం అన్నదాతలను అతలాకుతలం చేసింది. బుధవారం జిల్లా అధికారులు డీఎస్ఓ శ్రీనివాస్, మండల అధికారులు, తహసిల్దార్ సురేష్, లింగంపల్లి, లోకిరేవు, కొల్లూరు, చౌడూరు కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ధాన్యాన్ని తడవనీయకుండా జాగ్రత్త పడాలని రైతులకు నష్టం లేకుండా



కొనుగోలు కేంద్రంలో తడిసిన రైతుల ధాన్యం

చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు వారు సూచించారు. గత కొన్ని రోజులుగా భానుడి భగభగలతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు నిన్న రాత్రి కురిసిన వర్షం కాస్త ఉపశమనం ఇచ్చినప్పటికీ రైతన్నలను మాత్రం కోలుకోలేని దెబ్బ తీసింది. కురిసిన అకాల వర్షానికి నవాబుపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో సుమారు షెడ్డులో కాకుండా బయట దిగుమతి చేసుకున్న -మిగతా4లో..




మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


# ధాన్యం తరలింపు వేగవంతం

- ◆ తడిసిన ధాన్యాన్ని పారా బాయిల్డ్ మిల్లులకు తరలింపు
- ◆ జిల్లాలో ఇప్పటికీ 83,591 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- ◆ మహబూబ్‌నగర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా



ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఖుష్బు గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే27, ప్రభాతవార్త:** యాసంగి సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా మరియు మిల్లులకు తరలింపు ప్రక్రియను జిల్లా యంత్రాంగం వేగవంతంగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం కురిసిన అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల పరిధిలో సుమారు 564 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లు సమాచారం అందడంతో జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ, పౌర సరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ధాన్యం తరలింపుపై ప్రత్యేక చర్యలుతడిసిన ధాన్యం రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు లారీలు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి అత్యవసరంగా మిల్లులకు తరలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు సుమారు 556 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సమీపంలోని పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు విజయవంతంగా తరలించారు. మిగిలిన 8 మెట్రిక్ టన్నుల ధాన్యం వద్ద భారీగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో వెంటనే తరలించడం సాధ్యంకాలేదని, నీటిని తొలగించిన అనంతరం ధాన్యాన్ని సంచుల్లో నింపి మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. భూత్పూర్ మండలంలో ప్రత్యేక పర్యవేక్షభూత్పూర్ మండలం షేరిపల్లి గ్రామానికి చెందిన రైతు కె. శ్రీనివాసులు నిల్వ చేసిన వరి వర్షాల కారణంగా పూర్తిగా తడిసిపోవడంతో అధికారులు వెంటనే స్పందించి పరిశీలనలు చేపట్టారు. హస్నాపూర్ పీపీసీని పరిశీలించిన జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, రైతు వరిని పీపీసీ వద్ద కాకుండా సమీపంలోని లోతట్టు ప్రాంతంలో ఆరబెట్టినట్లు గుర్తించారు. భారీ వర్షాలతో అక్కడ సుమారు 150200 వరి సంచులు నీటిలో తడిసిపోయినట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో తాటికొండలోని నరహరి పారా బాయిల్డ్ రైస్ మిల్ యాజమాన్యంతో అధికారులు చర్చించి, ముందుగా వరిని అక్కడి నుంచి తరలించి, సక్రమంగా సంచుల్లో నింపి మిల్లుకు తీసుకురావాలని నిర్ణయించారు. రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ధాన్యాన్ని సురక్షితంగా తరలించి ఎంఎస్పీ చెల్లింపులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

### కొనుగోళ్లు..చెల్లింపులు..

జిల్లాలో ఇప్పటివరకు 15,046 మంది రైతుల నుంచి 83,591 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, అందులో 81,681 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే వివిధ రైస్ మిల్లులకు తరలించినట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే 11,267 మంది రైతులకు కనీస మద్దతు ధర కింద సుమారు రూ.145 కోట్ల చెల్లింపులు విడుదల చేసినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లులకు తరలింపు మరియు ఎంఎస్పీ చెల్లింపుల ప్రక్రియలను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతంగా అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు.

# రైతు ప్రయోజనాలే లక్ష్యం

- ● ధాన్యం తరలింపులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు
- ● తరుగు పేరుతో రైతులకు అన్యాయం జరగకూడదు
- ● అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలి
- ● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే27 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులకు, రైస్ మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సివిల్ సప్లై, వ్యవసాయ, రవాణా, రెవిన్యూ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో కలిసి జిల్లాలోని కొనుగోలు పరిస్థితులను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలకు తీసుకువస్తున్నందున, ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతులు ధాన్యం తీసుకొచ్చిన వెంటనే తూకం, హమాలీ, లోడింగ్, రవాణా వంటి అన్ని ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలు సమయంలో తాలు తరుగు" పేరుతో రైతులకు అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారమే తేమ శాతం, నాణ్యత అంచనా వేయాలని, అదనపు కోతలు విధించడం లేదా రైతులను అనవసరంగా ఇబ్బందులకు గురి చేయడం సహించబోమన్నారు. ఇటీవల జిల్లాలోని కొన్ని కొనుగోలు కేంద్రాలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం ఈ ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా సమయానికి లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు కేంద్రాల వద్ద ఎక్కువసేపు వేచి ఉండకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, తాగునీరు, విద్యుత్, కూర్చునే సదుపాయాలు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా -మిగతా4లో..

# 2500 మంది ఇండ్లలో 'కళ్యాణ' కాంతులు

- ◆ ఆడబిడ్డలు, రైతుల సంక్షేమమే ధ్యేయం
- ◆ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో ప్రజా సంక్షేమానికి విశేష ప్రాధాన్యతనిస్తూ అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన 160మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు 2,500 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసే అవకాశం లభించిందని, గతంలో ఎప్పుడూ ఇంత పెద్ద సంఖ్యలో చెక్కులు ఇవ్వలేదని చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత మంది అర్హులైన వారికి ఈ పథకం అందేలా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వారి విద్య, ఉపాధి, స్వయంసమృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారు విద్య, ఉపాధి, వ్యాపారం వంటి రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రోత్సాహం లభిస్తోందని చెప్పారు. ఇందిరమ్మఇళ్ల పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు సుమారు 4.5 లక్షల ఇళ్లు నిర్మించామని, వచ్చే సంవత్సరం



కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న విప్ యెన్నం

జూన్ 2 నుండి 2 లక్షల ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనిఆయన వెల్లడించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, సుమారు 25లక్షల రైతు కుటుంబాలు అప్పుల భారం నుంచి విముక్తి పొందాయని తెలిపారు. గతంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలను అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఉండేదన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు అండగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రతి వర్గం ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు, రైతులు, విద్యార్థులు అందరూ అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళలను ఆర్థికంగా -మిగతా4లో..

# మహిళా ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

- ◆ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మే 27, ప్రభాతవార్త:** మహిళా ఆర్థిక స్వావలంబనే పరమావధిగా... తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందనీ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సమైక్య ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మహిళా సమాఖ్య భవనంలో నూతనంగా ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ హాల్ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో మహిళ లకు భావన వంటిపై రుణాలు ఇచ్చారని, నేడు రేవంత్ రెడ్డి పాలనలో మహిళలను మహారాణులుగా చేయాలన్న ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలు ఇస్తున్నారని వివరించారు. 1996లో మహిళా సంఘాలు



వీడియో కాన్ఫరెన్స్ హాలును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే





సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఏర్పాటు అయ్యాయని అప్పుడు కేవలం 10 వేల రూపాయలు మాత్రమే మహిళా సంఘాలకు రుణంగా ఇచ్చేవారని నేడు 20 లక్షల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీ లేకుండా రుణం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేవలం వనపర్తి నియోజకవర్గంలో 104 మహిళా సంఘం భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. మహిళా సంఘంలోని మహిళలకు 10 లక్షల బీమా కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇప్పటివరకు 6000 సంఘాలకు రూ.324 కోట్ల రుణాలు ఇచ్చినట్లు అన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కేంద్ర -మిగతా4లో..

# ముగ్గురిని చంపి.. తాను ఉరేసుకొని..

- ● అప్పుల భారంతో కటుంబం బలి
- ● కుటుంబ సభ్యులను చంపేసాక బావమరిదికి ఫోన్
- ● తాను చనిపోతున్నానంటూ సూసైడ్
- ● వనపర్తి జిల్లా సలకలాపూర్‌లో ఘటన



(ఫైల్)



ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న నరసింహులు



కుమారుడ్ని తాళ్లతో కట్టి సంపులో పడవేసిన దృశ్యం

**ఖిల్లాగణపురం మే27, ప్రభాతవార్త:** అప్పుల బాధను భరించలేక కుటుంబ సభ్యులను నీటి సంపులో ముంచి.. తాను ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మహబూబ్నగర్ జిల్లాలోని దేవరకద్ర మండలం దోకూరు గ్రామానికి చెందిన గంగల నర్సింహులు (40)మామిడి తోటలు లీజుకు తీసుకొని పండ్ల వ్యాపారం చేసేవాడు. ఆరు సంవత్సరాల క్రితం స్వగ్రామంలో అప్పులు ఎక్కువై గణపురం మండలంలోని సలకలాపూర్ గ్రామానికి సమీపంలో భీమవరానికి చెందిన శ్రీనివాసరావు మామిడి తోటను లీజుకు తీసుకొని అక్కడే రేకుల షెడ్డులో భార్యా పిల్లలతో నివాసం ఉంటున్నాడు. ఏడాది క్రితం తను చేసిన అప్పులు 70 లక్షలు దాటడంతో కోర్టుకు వెళ్లాడు. గ్రామస్తులు సర్ది చెప్పడంతో అప్పుల వారికి కొంత మొత్తం చెల్లించి మిగతా డబ్బులు తర్వాత ఇస్తానని చెప్పి గ్రామాన్ని వదిలిపెట్టాడు. ఇటీవల మళ్లీ అప్పుల వారి బాధలు ఎక్కువ కావడంతో వారి బాధలు భరించలేక బుధవారం మధ్య రాత్రి తర్వాత తన భార్య ఎల్లమ్మ (36), కుమారుడు సాయి నిహాల్ (15)కూతురు సాహితీశ్రీ (13) ముగ్గురిని తోటలో ఉన్న సంపులో తాళ్లతో కట్టి పడేసి చంపాడు. ఈ విషయం గద్వాలలో ఉన్న తన బావమరిది వెంకటేష్‌కు రాత్రి ఒంటిగంట యాభై నిమిషాలకు ఫోన్ చేసి మీ చెల్లిని పిల్లలను చంపేశానని స్వగ్రామం -మిగతా4లో..

## భూత్పూర్‌లో దంచికొట్టిన వాన

- 10.8 సెంటిమీటర్ల వర్షపాతంగా నమోదు
- కొత్తమొల్గరలో అత్యధికంగా 11.2 సెంటిమీటర్ల వర్షం
- అర్థరాత్రి ఒళ్లు గగ్గుర్పొరిచే ఉరుములు, మెరుపులు

**భూత్పూర్,మే 27,ప్రభాతవార్త :** పగలంతా మండే సూరీడు..సాయంత్రమైదంటే చల్లటి ఆహ్లాదకర వాతావరణం..ఉరుములు,మెరుపులతో ఒళ్లు గగ్గుర్పొరిచే పిడుగుల్లాంటి శబ్ధాలు,,ఇవి గడిచిన వారం రోజులుగా ఆకాశంలో జరుగుతున్న వింతలు..విశేషాలు..ప్రస్తుతం రోహిణికార్తె ఎండలతో హడలెత్తించే భానుడి భగభగలతో సతమతమయ్యే జనాలకు ఈ అకాల వర్షాలు కొంత వరకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నప్పటికి ఈ అకాల వర్షాలు మేలు కంటే కీడే అధికం చేస్తున్నాయని రైతులు భావిస్తున్నారు.ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం ఈ అకాల వర్షానికి తడిసి మద్దయి పండించిన పంట నీట మునుగుతోందని రైతులు గుండెలు బాధుకుంటున్నాడనే చెప్పాలి.ఇక బుధవారం అర్థరాత్రి భూత్పూర్ మండలంలో ఉరుములు,మెరుపులతో కూడిన కురిసిన అకాలవర్షం ముఖ్యంగా ఒళ్లు గగ్గుర్పొరిచే పిడుగుపాటు లాంటి ఉరుములు,మెరుపులు సామాన్య జనాలగుండెల్లో గుబులు రేపడంతో పాటుభయంకరమైన ఉరుములు ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేశాయనే చెప్పాలి. బుధవారం అర్థరాత్రి భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాల్లో కురిసిన వర్షం వివరాలు గమనిస్తే కొత్తమొల్గరలో అత్యధికంగా 11.2సెంటిమీటర్ల వర్షపాతం నమోదుకాగా,భూత్పూర్ పట్టణంలో 10.3సెంటిమీటర్ల వర్షం నమోదైంది.దీంతో పాటు భట్టుపల్లిలో 10.4సెంటిమీటర్లు,కప్పెటలో 10.2సెంటిమీటర్లు,కొత్తూరు,తాటపర్తి,హస్నాపూర్,శేర్పల్లిలలో 10సెంటిమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు.మొత్తం మీద భూత్పూర్ మండలంలో బుధవారం 10.8సెంటిమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.ఇక జిల్లాలోనే అత్యధిక వర్షపాతం దేవరకద్రలో నమోదైనట్లు తెలుస్తోంది.ఇక్కడ ఏకంగా 13.9సెంటిమీటర్ల వర్షం నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం



అంగన్వాడి టీచర్లకు ఫోన్లు అందజేస్తున్న దృశ్యం

**కోయిలకొండ మే 27, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో ఎదగడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని టిపిసిసి కార్యదర్శి అభిజయ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కోయిలకొండ ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడి టీచర్లకు ఆయన స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో భాగస్వాములై విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాబోవు రోజులలో అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే అన్ని సర్వే లను సరియైన పద్ధతిలోఅంగన్వాడి టీచర్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. బరువు, బాధ్యతలను మోస్తూ చిన్నారి విద్యార్థులకు ఆనందకరమైన ఆరోగ్యాన్ని అందించేందుకు అంగన్వాడి టీచర్లు ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. వీరి శ్రమకు తగిన ఫలితం లభించడం ఖాయం అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పెట్రోల్ బంకు, ఆర్టీసీ యజమాను లను చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అంగన్వాడి సిపిఓ శైలశ్రీ ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత ఆనంద్ , ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్ ,మండల తహసిల్దార్ రాజా గణేష్ , అంగన్వాడి సూపర్వైజర్లు రత్నమాల, తిరుపతమ్మ, భాగ్యలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. రవి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విద్యాసాగర్, నాయకులు సత్యపాల్ రెడ్డి, పిట్ల శేఖర్,ఎం.రామస్వామి, వై. పవన్ కుమార్ గౌడ్, విక్రం తేజ్ గౌడ్, సర్పంచులు సంపత్ కుమార్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భీమయ్య పాల్గొన్నారు.

## కొండాపురంలో ఘనంగా మారెమ్మ దేవర ఉత్సవాలు



**కెటిదొడ్డి మే 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో జరుగుతున్న మారెమ్మ దేవర ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే అమ్మవారి రథోత్సవాన్ని మారెమ్మ దేవాలయాలకు తీసుకువచ్చి ఉత్సవమూర్తులను అధిష్టించి పూజలు ప్రారంభించారు. బుధవారం ఉదయం మారెమ్మ దేవాలయంలో భక్తులు డప్పు వాయిద్యాల మధ్య, కలశాలతో, పూర్ణ కుంబాలతో ర్యాలీగా తీసుకెళ్లి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పొటేళ్లను బలిదానం చేసి బందు మిత్రులకు మద్యాహ్నం విందు భోజనాలు ఏర్పాటు చేశారు. మారెమ్మ అవ్వ దేవర సందర్భంగా మారెమ్మ అమ్మను ప్రముఖ సామాజిక కార్యకర్త చుక్క సుదర్శన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తులకు, రైతులకు పాడిపంటలతో వర్ధిలాలని ఆకాంక్షించారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి



**ఆత్మకూర్ మే27,ప్రభాతవార్త:** శాంతికి మారుపేరైన బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారం అందించాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ విజ్ఞప్తి చేశారు. గురువారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పరిశీలించారు. ఇదిగా చుట్టూ పేరుకుపోయినటువంటి ముళ్ళకంప మరియు చెట్లను తొలగింప చేసి ముస్లిం సోదరులు నమాజ్ చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ట్లుగా మున్సిపల్ కమిషనర్ ప్రభాతవార్తకు తెలిపారు. ఆత్మకూరు పట్టణంలోని ముస్లిం సోదరులే కాకుండా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆత్మకూరులోని ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేయనున్న నేపథ్యంలో ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముస్లిం సోదరులకు మంచినీటి సౌకర్యం తోపాటుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లుగా ఆయన తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంబడి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పాండురంగ స్వామి దేవాలయానికి లక్ష విరాళం

**ఆత్మకూర్ మే 27, ప్రభాతవార్త:** ఆత్మకూరుమండలంలోని మూలమల్ల గ్రామంలో గల పాండురంగ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి ఒక లక్ష 16 వేల రూపాయల విరాళాన్ని అందజేసినట్లుగా ఆలయ ప్రధాన పూజారి శ్రీధర్ జోషి ప్రభాతవార్తకు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలోని పాండురంగ స్వామి దేవాలయ పునర్నిర్మాణం కోసం చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా హైదరాబాద్ వాస్తవ్యులు నరేందర్ రెడ్డి బుధవారం రోజు పాండురంగ స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ పురం నిర్మాణం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేసినట్లుగా ఆయన తెలిపారు. గ్రామంలో ధూప దీప నైవేద్యం ప్రతినిత్యం కొనసాగుతున్న నేపథ్యంలో పాండురంగ స్వామి దేవాలయ పునర్ నిర్మాణానికి దాతలు తమ వంతు స్వచ్ఛందంగా సహాయ సహకారాలు అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**గోపాల్ పేట, మే 27 ప్రభాతవార్త :** గోపాల్‌పేట మండలం పొల్కే పహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పిట్టల అబ్దుల్లా (రవికుమార్) తల్లి నాగమ్మ గత ఐదు రోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం ఉదయం పొల్కేపహాడ్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు.నాగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అబ్దుల్లాతో మాట్లాడి నాగమ్మ మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.తమ కుటుంబానికి నేను అండగా ఉంటానని ఎలాంటి అవసరాలు ఉన్న తనను సంప్రదించవలసిందిగా అబ్దుల్లాకు ధైర్యం చెప్పారు.కార్యక్రమంలో గోపాల్‌పేట మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు సత్య శిలారెడ్డి,గ్రామ సర్పంచ్ బంగారయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పనులు నిర్వహించాలి

- నాణ్యతతో పనులు పూర్తి చేయాలి
- ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**అచ్చంపేట, మే,27 ప్రభాతవార్త:** నాణ్యతతో కూడిన పనులను పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులకు సూచించారు.బుధవారం అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని బల్మూర్ మండలం లోని కొండనాగుల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న రోడ్డు చదును పనులను హేమంత్ కేశవ్ పాటీల్ ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి పనుల పురోగతిని ఆయన నేరుగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కొండనాగుల గ్రామం లో పనులు జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్న కలెక్టర్ అక్కడ పనిచేస్తున్న కూలీలతో ఆప్యాయంగా మాట్లాడారు. రోజువారీ హాజరు నమోదు, కూలి చెల్లింపులు సమయానికి అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. కూలీలకు తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా కూలీలతో ప్రత్యేకంగా మాట్లాడి పనిస్థలాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసాకల్పించే ముఖ్యమైన పథకమని తెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న రోడ్డు చదును, చెరువుల అభివృద్ధి, వాననీటి సంరక్షణ వంటి పనులు గ్రామీణాభివృద్ధికి దోహద పడతాయని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతి పనిని పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను సూచించారు.రోడ్డు పనుల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. గ్రామస్తులు కూడా పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, గ్రామ రహదారుల అభివృద్ధితో రాకపోకలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి తాహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం




కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ జీ. వినోద్ కుమార్

**గోపాల్ పేట్ మే,27 ప్రభాతవార్త:** గోపాల్‌పేట ఐకేపీ కేంద్రం, వనపర్తి చిట్యాల అగ్రికల్చర్ మార్కెట్ యార్డుల్లో అదనపు కలెక్టర్ జీ. వినోద్ కుమార్ తనిఖీలు,తడిసిన ధాన్యం తరలింపునకు తక్షణమే వాహనాల ఏర్పాటు, ట్రక్ షీట్ల నమోదు వేగవంతం చేసి, రైతులకు త్వరగా చెల్లింపులు జరపాలని ఆదేశించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) స్పష్టం చేశారు. బుధవారం ఆయన గోపాల్‌పేట మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్య పు కొనుగోలు కేంద్రంతో పాటు వనపర్తిలోని చిట్యాల అగ్రికల్చర్ మార్కెట్ యార్డును అకస్మాత్తుగా సందర్శించి, వర్షానికి తడిసిన వరిధాన్యాన్ని నిశితంగా పరిశీలించారు.ఈ రెండు చోట్లా ఉన్న పరిస్థితిని గమనించిన అదనపు కలెక్టర్ తక్షణమే స్పందించారు.ధాన్యం మరింత పాడవకుండా ఉండేందుకు, రైస్ మిల్లులకు తరలించేలావెంటనే అవసరమైన వాహనాలను క్షేత్రస్థాయికి రప్పించి, ధాన్యాన్ని తరలించే ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జీ.వినోద్ కుమార్ మాట్లాడుతూ...రైతులు పండించిన తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. కొనుగోలు కేంద్రాల నిర్వా హకులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి. రవాణా కాంట్రాక్టర్లు ధాన్యం తరలింపునకు సరిపడా వాహనాలను అందుబాటులో ఉంచాలి."ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే నిబంధనల ప్రకారం ట్రక్ షీట్లను త్వరితగతిన ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని,తద్వారా రైతులకు సకాలంలో బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. రైతులు అధైర్యపడొద్దని, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటు న్నామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ తనిఖీల్లో మార్కెట్ కమిటీ అధికారులు, ఐకేపీ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## లైకా ఆరోగ్య పరిస్థితిని సమీక్షించిన జిల్లా ఎస్పీ

- అనారోగ్యంతో బాధపడుతున్న డాగ్ స్క్వాడ్ ట్రాకర్ "లైకా"
- హైదరాబాద్ పోలీసు వెటర్నరీ ఆసుపత్రిలో ఐదు రోజులపాటు చికిత్స
- ఎన్నో మర్డర్, దొంగతనం కేసుల విచారణలో కీలక పాత్ర పోషించిన ట్రాకర్





లైకా ఆరోగ్య పరిస్థితిని విచారిస్తున్న జిల్లా ఎస్పీ

**వనపర్తి, మే 27, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పోలీసు శాఖలో డాగ్ స్క్వాడ్ విభాగానికి చెందిన ట్రాకర్"లైకా" గత పదేళ్లుగా జిల్లాలో జరిగిన ఎన్నో మర్డర్, దొంగతనం, ఇతర క్లిష్ట కేసుల విచారణలో కీలక పాత్ర పోషించి పోలీసుశాఖకు విశేష సేవలు అందించిందని జిల్లా ఎస్పీ సునితరెడ్డి తెలిపారు. డాగ్ స్క్వాడ్ విభాగానికి చెందిన ట్రాకర్ "లైకా" అనారోగ్యానికి గురైనందున ఎస్పీఆదేశాల మేరకు హైదరాబాద్ మోయినాబాద్‌లోని పోలీసు వెటర్నరీ ఆసుపత్రిలో ఐదు రోజుల పాటు ప్రత్యేక చికిత్స అందించారు. చికిత్స అనంతరం బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో లైకా ఆరోగ్య పరిస్థితిని ఎస్పీ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా డాగ్ హ్యాండ్లర్‌కు లైకాను మరింత జాగ్రత్తగా చూసుకోవాలని, సమయానికి ఆహారం, మందులు అందించాలని సూచించారు. పోలీసు శాఖలో సేవలందిస్తున్న జంతువులు కూడా శాఖకు అమూల్యమైన భాగస్వాములేనని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖలో డాగ్ స్క్వాడ్ విభాగం నిశ్శబ్ద యోధుల్లా పనిచేస్తూ ఎన్నో క్లిష్ట కేసుల ఛేదనలో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా ట్రాకర్ డాగ్ "లైకా" తమ అద్భుతమైన ఘ్రాణశక్తితో నేరస్థులను గుర్తించడం, ఆధారాలను కనుగొనడం, కేసులను త్వరితగతిన పరిష్కరించడంలో పోలీసులకు అపూర్వ సహకారం అందించిందని లైకా గత పదేళ్లుగా వనపర్తి జిల్లా పోలీసు శాఖకు అత్యంత నిబద్ధతతో సేవలందించింది. ఎన్నో మర్డర్, దొంగతనం కేసుల విచారణలో కీలక ఆధారాలను గుర్తించి నేరస్థులను పట్టుకోవడంలో తన ప్రత్యేక ప్రతిభను చాటుకుంది. ఒక పోలీసు సిబ్బంది ఎంత అంకితభావంతో పని చేస్తారో, అంతే విధంగా లైకా కూడా శాఖ పట్ల విశ్వాసంతో సేవలందించింది. పోలీసు శాఖలో సేవలందిస్తున్న "లైకా" ఆరోగ్యం, సంక్షేమం పట్ల కూడా మేము పోలీసులతో సమాన బాధ్యతతో వ్యవహరిస్తాము. లైకా త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు ఎస్పీ, రాజేష్ మీనా, డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్ లు ఉన్నారు.

## విధుల నుండి మెట్‌ను తొలగించడం పట్ల ఉపాధి కూలీల నిరసన



నిరసన తెలుపుతున్న ఉపాధి హామీ కూలీలు

**లింగాల,మే 27,ప్రభాతవార్త :** విధుల నుండి మెట్‌ను తొలగించడం సరికాదంటూ మండలంలోని అప్పాయపల్లి గ్రామానికి చెందిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు బుధవారం లింగాల మండల కేంద్రంలోని కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు.గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా సీనియర్ మెట్‌గా పనిచేస్తున్న నిరంజన్‌ను ఉద్దేశపూర్వకంగా బాధ్యతల నుంచి తొలగించి, ఇతరులకు మెట్ బాధ్యతలు అప్పగించారని కూలీలు ఆరోపించారు.ప్రస్తుతం పనులు నిర్వహిస్తున్న మెట్‌ల వల్ల గ్రామంలోని అసలు కూలీలకు ఉపాధి పనులు సక్రమంగా అందడం లేదని, తమ పేర్లు నమోదు చేయకుండా పనులకు దూరం పెడుతున్నారని కూలీలు ఆరోపించారు. దీంతో రోజువారీ కూలి పనులు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. పనులు చేసినా కూలి డబ్బులు సకాలంలో రావడం లేదని, కొంత మందికి చెల్లింపులు నిలిచిపోయాయని ఆరోపించారు.గతంలో నిరంజన్ మెట్‌గా ఉన్న సమయంలో అందరికీ సమానంగా పనులు లభించేవని, ఎలాంటి వివాదాలు లేకుండా పనులు సాగేవని కూలీలు పేర్కొన్నారు. ప్రస్తుతం కొత్తగా బాధ్యతలు చేపట్టిన వారు తమకు అనుకూలంగా ఉన్న వారికే పనులు ఇస్తూ మిగతా కూలీలను పక్కన పెడుతున్నారని విమర్శించారు.సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కూలీలు కార్యాలయం ఆవరణంలో బైఠాయించారు. సమాచారం అందుకున్న ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపిఓ ఇమామ్ ఆలీ అక్కడికి చేరుకుని కూలీలతో మాట్లాడారు. సమస్యను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో కూలీలు ఆందోళన విరమించారు.

## ఘనంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి



**అచ్చంపేట, మే 27 ప్రభాతవార్త :** భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో నెహ్రు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పురోగతికి నెహ్రూదూరదృష్టితో రూపొందించిన ప్రణాళికలు, ఆయన పాటించిన ప్రజాస్వామ్య విలువలు చిరస్మరణీయమని కొనియాడారు. భారతదేశంలోశాంతి భద్రతలు, విజ్ఞానసాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన వేసిన బలమైన పునాదులే నేడు దేశాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టాయని గుర్తుచేశారు. భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలిచిన పండిట్ నెహ్రూ ఆశయాలు, ఆదర్శాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ మహనీయుడి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్, గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ పాషా, రామనాథం, కటకం రఘురాం, శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

### అచ్చంపేట- ఉప్పునుంతల ప్రధాన రహదారి

## రోడ్ల పై ఉన్న చెట్లు నరికి వేత

### ఫారెస్ట్ అధికారులు ఎక్కడ ?



ఉప్పునుంతల నుంచి అచ్చంపేటకు వెళ్లే ప్రధాన రహదారిలో నరికిన చెట్లు

**ఉప్పునుంతల, మే27 ప్రభాతవార్త:** ప్రభుత్వాలు చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని నినాదాలు చేసుకుంటూ ఎంతో హంగామా ఆర్భాటంతో ప్రధాన రహదారుల గుండా చెట్ల మొక్కలు నాటారు. గత ప్రభుత్వ హయాంలో అచ్చంపేట ఉప్పునుంతల ప్రధాన రహదారి గుండా ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటారు. కానీ వాటి పర్యవేక్షణ లేకపోవడం ఆమార్గం గుండా ఉన్న చెట్లను నరికి వేస్తున్న పట్టించుకున్న అధికారులు లేకపోవడం విడ్డూరంగా ఉందని చెప్పవచ్చు. పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ ఇంటింటి వద్ద మొక్కలు నాటాలని అధికారులు హంగామా, ఆర్భాటాలు చేసి మొక్కలు నాటి వదిలేశారు. వర్షాలకు అట్టి మొక్కలు పెద్ద చెట్లుగా మారాయి. కానీ ఇటీవలఓ ప్రైవేట్ సంస్థ వారు ఏకంగా చెట్లను నరికి వేశారు. కట్టు దిట్టంగా పర్యవేక్షించే అటవీశాఖ అధికారుల అడ్రస్ ఎక్కడ అని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిత్యం ప్రధాన రహదారి గుండా వెళ్లే వాహన చోదకులు చెట్ల నరికివేతను చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. హరితహారం కార్యక్రమం కిందచెట్లను నాటారు కానీవాటి పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా నరికి వేస్తున్నారని, ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కారుస్తున్న పట్టించుకున్న అధికారులు లేకపోవడం చాలా విడ్డూరంగా ఉంది. ఉప్పునుంతల నుంచి దాదాపు నాలుగు కిలోమీటర్ల వరకు చెట్లను నరికి వేయడం చూసినా అధికారులు పట్టించుకోకపోవడం ఎంతవరకుసమంజసమని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామాలలో రైతులు, సామాన్య ప్రజలు తన సొంత పొలంలో ఉన్న చెట్లను నరికి వారి అవసరాలకోసం తీసుకు వెళ్లడానికి ఎన్నో ఆంక్షాలు విధించే ఫారెస్ట్ అధికారులు అచ్చంపేట ఉప్పునుంతల ప్రధాన రహదారి గుండా చెట్ల ను నరికి వేసిన పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవ తీసుకొని ఉప్పునుంతల నుంచి అచ్చంపేట కు వెళ్లే ప్రధాన రహదారిలో చెట్ల ను నరికి వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయం

### టిపిసిసి ఉపాధ్యక్షుడు డా. చిక్కుడు వంశీకృష్ణ



ఉప్పునుంతల హైస్కూల్‌లో భోజనశాలకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

**ఉప్పునుంతల, మే27 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించే భోజనశాల కు టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ చే బుధవారం భూమి పూజ చేశారు. హై స్కూల్ పాత భవనాన్ని కూల్చివేశారు. ఆ స్థానంలో మద్దు బ్రదర్స్ దాతృత్వం(ఎం.ఎస్.ఆర్. ప్రాజెక్టుఅండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్) వారు అందిస్తున్న రూ.30 లక్షల వ్యయంతో నిర్మించే భవనం భోజన శాల ( డైనింగ్ హాల్)నిర్మాణపు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు సింగిల్ విండో పర్సన్ ఇంఛార్జి మద్దు నరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు, పిఎం శ్రీజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజస్వప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి చంద్ర శేఖర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి,శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లె లక్ష్మ య్య, అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ గార్ల పాటి శ్రీనివాసులు, అంతటి మల్లేష్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ తిప్పర్తి జగన్మోహన్ రెడ్డి, సింగిల్ విండో సిఇఓ కొత్త రవీందర్ రావు, ఐకెపి ఎపిఎం బాలచందర్, మహిళా సమాఖ్య సభ్యురాలు,యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి అంతటి శేఖర్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెడమోని భాస్కర్, కొత్త అచ్యుతా రెడ్డి, రతన్ సింగ్, ఆలూరి శ్రీనివాసులు,తిరుపతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ పేట్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా గగనం నరహరి నియామకం

**గోపాల్ పేట, మే 27 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా నియోజకవర్గ పరిధిలోని గోపాల్‌పేట మండల కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా చాకల్‌పల్లి గ్రామానికి చెందిన గగనం నరహరి నియమితులయ్యారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె. శివసేన రెడ్డి ఆమోదించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎం.ఎల్.సి బి. మహేష్ కుమార్ గౌడ్ క్షేత్రస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆకాంక్షించారు.హర్షం వ్యక్తం చేసిన నాయకులు,కార్యకర్తలుగగనం నరహరి నియామకం పట్ల గోపాల్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.ఆయన నాయకత్వంలో మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు ధీమావ్యక్తం చేశారు.కృతజ్ఞతలు తెలిపిననూతన అధ్యక్షుడు తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు శివసేన రెడ్డిలకు నరహరిఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అందరినీ కలుపుకొని మండలంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## మహానాడుకు బయలుదేరిన టిడిపి నేతలు

**అచ్చంపేట, మే 27 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీమహానాడు కార్యక్రమానికి అచ్చంపేట టిడిపి నేతలు బుధవారం బయలుదేరారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు కంకణ బద్దులు కావాలని పార్టీ విజయపథంలో నడిచేందుకు ప్రతిఒక్కరు ముందుకు వెళ్లాలని వారు సూచించారు. కార్యక్రమంలో వెంకటరమణ, సత్యనారాయణ, కృష్ణయ్య,తిరుపతయ్య, తదితరులు వెళ్లారు.

## శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుకలు నిర్వహించుకోవాలి

- ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు
- వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి



**వనపర్తి, మే27, ప్రభాతవార్త:** త్యాగం, సహనం, సోదర భావానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి వనపర్తి జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం, ప్రేమ, దయ, సోదరభావం వంటి గొప్ప మానవీయ విలువలను చాట చెప్పే పవిత్రమైన పర్వదినమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సుఖసంతోషాలతో, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలో బక్రీద్ వేడుకలు శాంతియుత వాతావరణంలో, పరస్పర గౌరవభావంతో నిర్వహించుకోవాలని సూచించారు. సామాజిక ఐక్యతను కాపాడుతూ, పరస్పర సహకారంతో పండుగను విజయవంతంగా జరుపుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఎటువంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

## గిరిజన ఆశ్రమ వసతి గృహంలో విచారణ



పరిసరాలను పరిశీలిస్తున్న దృశ్యం

**వెల్దండ, మే 27 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ వసతి గృహలో ఇంతకు ముందు విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతి కల్పించకపోవడంతో పాటు అసంపూర్తిగా విధులు నిర్వర్తిస్తున్న వార్డెన్ జాన్సన్ బాబుపై ఫిర్యాదు రావడంతో అప్పటి కలెక్టర్ బాదావత్ సంతోష్, డిటిఓ ఫిరంగిని ప్రత్యేక అధికారిగా నియమించి విచారణ చేసి కలెక్టర్‌కు నివేదిక ఇవ్వడంతో అప్పటి ప్రిన్సిపాల్ జాన్సన్ బాబును సరెండర్ చేయడంతో నా తప్పు ఏమి లేదంటూ కక్షపూరితంగానే అప్పటి అధికారి వ్యవహరించినారని వార్డెన్ జాన్సన్ బాబు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ విచారణ ప్రత్యేక అధికారిగా జిల్లా ఫైరింజన్ అధికారి గిరిధర్ రెడ్డిని నియమించడంతో మంగళవారం వసతి గృహాన్ని సందర్శించి అప్పటి వార్డెన్ లతోపాటు ఇప్పుడు కొనసాగుతున్న వార్డెన్, వంట సిబ్బందితో పాటు 9మందిని విచారించి పరిసరాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు నివేధిక అందజేస్తానన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఏబీవీపీ



మాట్లాడుతున్న ఎబివిపి నాయకులు

**పెబ్బేరు,మే 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెబ్బేరు శాఖ ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులుకొరత ఉపాధ్యాయ ఖాళీలు తగిన విద్యా సామాగ్రి లేకపోవడం వల్ల విద్యార్థులు గతంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దయనీయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలపై ప్రభుత్వం నిఘా ఉంచి గాడిన పెట్టి దోపిడికి అడ్డుకట్ట వేయాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్కులు మౌలిక వసతులు కల్పించాలన్నారు. విద్యాభ్యాసంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామీణ ప్రాంత విద్యార్థులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి నాణ్యమైన విద్య అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఇటిక్యాల శివ, ఫాజిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎండి సుల్తాన్ అలీ



**రేవల్లి, మే 27 ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని నాగపూర్ గ్రామానికి చెందిన సుల్తాన్ అలీ రేవల్లి మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియామకం అయ్యారు. ఆయన ఇరవై ఒక్క సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్న క్రమంలో మండల అధ్యక్షుడిగా టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ మే 11న జారీ చేసిన ఉత్తర్వులో ఆయన ప్రకటించారు. గతంలో ఆయన కోఆప్షన్ నెంబర్‌గా పనిచేశారు. ఈ అధ్యక్షుడు నియామకంపై సీఎం రేవంత్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి, ఎమ్మెల్యే మెగారెడ్డి, చిన్నారెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకున్న వారి పై నమ్మకంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మండల అధ్యక్షుడు సుల్తాన్ అలీ తెలిపారు.

## మద్దూరు మండల సర్పంచుల సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



సర్పంచుల సంఘం కమిటిని సన్మానిస్తున్న దృశ్యం

**మద్దూరు, మే 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలోసమావేశమై మండల సర్పంచుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లక్కయపల్లి గ్రామ సర్పంచ్ యాదగిరి, ఉపాధ్యక్షుడిగా హన్మే నాయక్ తండ సర్పంచ్ రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ ఎం.సాయప్ప, కార్యదర్శిగా చింతల్ దిన్నె గ్రామ సర్పంచ్ మహిపాల్, కోశాధికారిగా చెన్వార్ గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డిలను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని సర్పంచుల సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున ముందుండి పోరాడతామని తెలిపారు. సర్పంచుల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

**వెల్దండ, మే 27 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన చల్లమల్ల రామస్వామి గౌడ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్నాడు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రామస్వామిగౌడ్‌ను గ్రామానికి చెందిన తిరుమందాస్ నాగరాజు గౌడ్ మరియు గౌడ సభ్యులు బాధితుడిని పరామర్శించి రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయానికి సహకరించిన గౌడ సంఘం మండల అధ్యక్షులు మట్ట వెంకటయ్య గౌడ్, నాయకులు మట్ట విష్ణు గౌడ్, జగన్ గౌడ్, రఘు గౌడ్, చంద్రకాంత్ గౌడ్, రామచంద్ర గౌడ్, కృష్ణ గౌడ్, రామకృష్ణ గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ కుమార్, నాగేష్ గౌడ్, బాలస్వామి, రవీందర్ యాదవ్, అశోక్ గౌడ్, వెంకటయ్య గౌడ్, తిరుపతయ్య, యువరాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై కలెక్టర్ ఆరా

- వైద్య సేవలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు
- పీహెచ్‌సీల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



ఆస్పత్రి సమస్యలపై ఆరా తీస్తున్న కలెక్టర్

**అచ్చంపేట, మే 27 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. వైద్య సేవలో నిరక్ష్యం చేస్తే సహించేది లేదని ప్రభుత్వ ఆసుపత్రులు పరిశుభ్రతకు ప్రాదాన్యం ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. బుధవారం అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూరు మండలం లో ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగాఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసినఏఎన్ఎం కిట్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. కిట్‌లో ఉన్న వైద్య పరికరాలు, మందులు, అత్యవసర సేవలకు ఉపయోగించే సామగ్రి గురించి సంబంధిత వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎం కిట్టులో పాము కాటు,కుక్క వ్యాక్సిన్‌లు, పిల్లలకు అందించే వ్యాక్సిన్లు ఉన్నాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని పరికరాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. అనంతరం ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయానికి అందుబాటులో ఉంటున్నారా, మందులు సరిపడా ఉన్నాయా,రోగులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై ఆరా తీశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని వైద్య అధికారులను హెచ్చరించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని, ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు. గర్భిణీలు, చిన్నారులకు అందించే వైద్యసేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు సకాలంలో అందేలా అవసరమైనచర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో యాదగిరి, తహసీల్దార్ శ్రీనివాస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, స్థానిక వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మన్నెంకొండకు మరింత శోభ

- విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- శ్రీకృష్ణుడి విగ్రహ స్థాపనకు స్థల పరిశీలన





**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 27 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని ప్రసిద్ధ మన్నెంకొండ దేవస్థానం అనుబంధంగా ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న శ్రీకృష్ణ భగవానుడి విగ్రహ స్థాపనకు సంబంధించి స్థల పరిశీలన చేశారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, టూరిజం శాఖ అధికారులతో కలిసి విగ్రహ స్థాపనకు అనుకూలమైన స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. విగ్రహం ఏర్పాటు వల్ల భక్తులకు కలిగే సౌకర్యాలు, దేవాలయ అభివృద్ధి, పర్యాటక ఆకర్షణ పెంపు వంటి అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మన్నెంకొండ దేవస్థానం రాష్ట్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా గుర్తింపు పొందిందని, ఇక్కడ శ్రీకృష్ణ విగ్రహ స్థాపనతో భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతి కలుగుతుందని తెలిపారు. అలాగే ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనశ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించి, స్వామి వారిని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం వేద పండితులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,నాయకులు సుధాకర్‌రెడ్డి, మల్లుఅనిల్ రెడ్డి,కార్పొరేటర్లు, దేవస్థానం అధికారులు, టూరిజం శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు మరింత చేరువ

### వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్





రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

**వనపర్తి, మే 27, ప్రభాతవార్త:** జిల్లాలో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేపట్టి రెడ్ క్రాస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దాన కిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలో సభ్యత్వ నమోదును విస్తృతంగా పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేపట్టి రెడ్ క్రాస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. శ్రీనివాసులు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు. సమాజ సేవలో రెడ్ క్రాస్ కీలకపాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ డా. ప్రియాంక నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రాజేంద్ర కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తడిసి ములకెత్తిన ధాన్యాన్ని చూసి చలించి పోయిన మాజీ మంత్రి


**సన్నాలకు బోనస్ అంటే ఆశపడి మోసపోయిన రైతాంగం**
**కలెక్టర్‌కు ఫోన్ ద్వారా రైతుల ఆగచాట్లు తెలిపి,**
**తడిసిన ప్రతి గింజ కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేసిన మాజీ మంత్రి**



ఐకెపి సెంటర్లో వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**పెద్దమందడి, మే 27 ప్రభాతవార్త:** వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తూ పెద్దమందడి ఘన్పూర్ మండలాల్లో పలు గ్రామాల్లో ఐకెపి సెంటర్స్ సింగిల్ విండో సెంటర్స్ మిగతా కొనుగోలు కేంద్రాలలో విస్తృతంగా పర్యటించి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని చూసి రైతులు పడుతున్న హరిగోశ చూసి చలించిపోయిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి రైతులను ఓదార్చి ధైర్యం చెప్పారు. రాష్ట్రంలో ఐదు లక్షల 42వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని ప్రభుత్వం 90 లక్షల ధాన్యం సేకరణ చేస్తున్నామని చెప్పి అందులో కూడా 40% కొనుగోలు చేయలేదని విమర్శించారు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీల నిరక్ష్యం వైఫల్యం వల్ల రైతులు ధాన్యాన్ని అమ్మడానికి నెలలునెలలుగా పడిగాపులు పడుతున్నారని రైతులు దినస్థితి చూస్తే కడుపు కడుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో విస్తృతంగా పర్యటించి రైతుల సాధకబాధకాలను తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడుతూ రైతుల ఆగచాట్లు హరిగోశ వర్ణనాతీతం అని వెంటనే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వేదికలను ఉపయోగించుకొని అందులో ధాన్యాన్నినిలువ చేసే అవకాశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. లారీలు ట్రక్కులు లేని వారికి ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు ఇచ్చారుఅని విచారణ చేసి చర్యలు తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు. తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట రైతు సమితి మాజీ అధ్యక్షులుజగదీశ్వర్ రెడ్డి, జిల్లా మీడియాకన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణయ్య,మన్నెంగౌడ్, పులిందర్ నాయక్, ప్రతాప్,లక్ష్మణ్, మా ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## సోలార్ ప్లాంట్ ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి రూరల్, మే 27 ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన మహిళా వారోత్సవాల సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలో రూ. 4 కోట్లు ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. వనపర్తి జిల్లాలో మొదటగా వనపర్తి మండలంలోని సవాయిగూడెం, ఆత్మకూరు మండలాలకు ఈ సోలార్ ప్లాంట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని, వడ్డీలేని రుణాలను, ఆర్టీసీ బస్సులకు ఓనర్లను, డీజిల్ బంకులకు ఓనర్లుగా, పాఠశాల విద్యార్థులకు బట్టలు కుట్టే వారిగా, పాఠశాలలో వంటలు చేసే వారిగా, క్యాంటీన్ నడిపే వారిగా, మహిళల పేరుపై రైస్ మిల్లుల ఏర్పాటు, గోదాంల నిర్మాణం ఇలాంటి అనేక కార్యక్రమాలను చేపట్టి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్, డిఆర్డిఓ ఉమాదేవి, మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, గ్రామాల సర్పం చులు,మహిళా సంఘం సభ్యురాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో షాపు దగ్ధం



**కల్వకుర్తి, మే 27 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో సిల్వర్ జూబ్లీ క్లబ్ పక్కన అన్నపూర్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ షాప్ (సుదర్శన్ సెట్) బుధవారం రాత్రి ఉరుములతో కూడిన వర్షం రావడంతో షార్ట్‌సర్క్యూట్‌తై షాపు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సంఘటన స్థలాని పరిశీలించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ప్రభుత్వ పరంగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పుస్తకాలరాహుల్, కౌన్సిలర్లు రామరాజు, రమాకాంత్ రెడ్డి, యువ నాయకులు దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

- పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి
- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మే27 ప్రభాతవార్త:** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి జిల్లా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు, మానవత్వానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు. ప్రజలంతా పరస్పరం మతాలను గౌరవించుకుంటూ సోదరభావంతో పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు .పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్‌శాఖ తరఫున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈద్గాలు, మసీదులు, ప్రార్థనా స్థలాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతంకలిగించే విధంగా పోస్టులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 లేదా డయల్100 ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ డి. జానకి కోరారు.

## ఇంటర్మీడియట్‌లో కొల్లాపూర్ రచయిత్రి పాఠాలు

**కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన రచయిత్రి, కవయిత్రి డా.మేకల ఇందిరా దేవి**



**కొల్లాపూర్,మే 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతనంగా ముద్రించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం తెలుగు పాఠ్య పుస్తకంలో కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన రచయిత్రి, కవయిత్రి డా. మేకల ఇందిరా దేవి రచించిన పాఠాలను చేర్చడం జరిగింది. ఇందుకు కొల్లాపూర్ కవులు, రచయితలు వేదార్థం మధు సూదనశర్మ, పెద్దూరి వెంకటదాస్,రఘు వీర్ ప్రతాప్, మేనావత్ రామదాసు నాయక్,డా.గుడేలి శ్రీను,ఆమనికృష్ణ, వేముల కోటయ్య తదితరులు పత్రికా ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సారస్వత పరిషత్ సభ్యులు వేదార్థం మధుసూదన శర్మ మాట్లాడుతూ, కొల్లాపూర్ పట్టణానికి చెందిన ,మేకల లక్ష్మమ్మ, బాలయ్యల కూతురు డా.మేకల ఇందిరాదేవి ఉన్నత విద్యా భ్యాసం చేసి, "పాలమూరు జిల్లా గ్రామ దేవతలు ప్రత్యేకత" అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో పి.హెచ్.డి.పరిశోధన చేసి,1999లో డాక్టరేటు పట్టాను పొందింది. ఆమె సిద్ధాంత గ్రంథంలోని కొంత భాగాన్ని, "గ్రామ దేవతలు, ఆచారాలు వ్యవహారాలు"అనే పాఠంగా, ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు పాఠ్య పుస్తకంలో ముద్రించారని చెప్పారు. తెలంగాణగ్రామీణ సంస్కృతి, జాతరలు, గ్రామ దేవతలు, విశ్వాసాలు,సంప్రదాయాలను ఈ పాఠంలో వారు పరిచయం చేశారని అన్నారు. మైసమ్మ,ఎల్లమ్మ,పోచమ్మ, ఈదమ్మ వంటి గ్రామదేవతల గురించిన వివరాలు, ఆచారాలు మొదలైన వాటి గురించి నేటి తరం విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా ఇంటర్మీడియట్ పాఠ్య పుస్తకంలో ఇందిరాదేవి రాసిన అంశాలను పాఠాలుగా చేర్చడం జరిగిందని ఆయన తెలిపారు.

## డబల్ ఓట్లపై ఆందోళన

- ఒకరికి రెండు ఓట్లు ఉంటే తొలగించాలంటూ అదనపు కలెక్టర్‌కు జడ్చర్ల ఆల్ పార్టీ నాయకుల వినతి



వినతి పత్రం అందజేస్తున్న పార్టీల నాయకులు

**జడ్చర్ల, మే 27, ప్రభాతవార్త :** జడ్చర్ల నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీలలో డబుల్ ఓట్లు, ఓటు హక్కు దుర్వినియోగంపై అన్నిపార్టీల నాయకులు తీవ్రఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై సమగ్ర విచారణ చేపట్టి, ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీలు మరియు మున్సిపల్ పరిధిలో కొంతమంది వ్యక్తులు రెండుచోట్ల ఓటు హక్కువినియోగిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేసి అర్హత లేని ఓట్లను తొలగించాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసంఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉండాలని, డబుల్ ఓట్లపై ప్రత్యేక విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటాం...

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర, మే 27 ప్రభాతవార్త:** రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం చివరి గింజవరకు కొనుగోలు చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల కష్టానికి తగిన గౌరవం ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవలకురిసిన అకాల వర్షాలతో ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి వెంటనే అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసిందన్నారు. తడిసిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల మేరకు పరిశీలించి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులు ఎలాంటి దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. రైతులకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైనఅన్నిఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, రైతుల పక్షాన ఎల్లప్పుడూనిలుస్తుందని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.

## సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్ చొరవతో ఐమాక్స్ లైట్లు

**గోపాల్ పేట, మే 27 ప్రభాతవార్త:** గోపాలపేట గ్రామంలోని గత కొన్ని రోజులుగా బస్టాండ్ ఆవరణలో ఐమాక్స్ లైట్లు పడటం లేదు. గ్రామ సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్ చొరవతో క్రేన్ సహాయంతో బుధవారం ఐమాక్స్ లైట్లు వేయించడం జరిగింది. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ పొడుగు సురేష్, మన్యం నాయక్, గాజుల సుధాకర్ పాల్గొనడం జరిగింది.

## వరి ధాన్యం ట్రాన్స్‌పోర్ట్ కోసం లారీలను అదనంగా సమకూర్చాలి

● కాంట్రాక్టర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**పెద్దమందడి, మే 27 ప్రభాతవార్త :** పెద్దమందడి మండలం పరిధిలోని సప్తగిరి,శ్రీభవాని శంకర ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిసందర్శించి ఆయా ప్రదేశాల్లో వరి ధాన్యం నిల్వల కోసం జరుగుతున్న అన్లోడింగ్ ప్రక్రియను బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్‌కుమార్ తో కలిసిపరిశీలించారు. ఆయారైస్ మిల్లర్లతో మాట్లాడిన కలెక్టర్ వరిఅన్లోడింగ్ ప్రక్రియను వేగవంతంచేయాలని ఆదేశించారు. ఇందు కోసం మరింత మంది కూలీలను ఏర్పాటు చేసుకొని లారీలను ఎక్కువసేపు నిలిపివేయకుండా వెంటనేఅన్లోడ్ చేయాలని సూచించారు. గోదాముల్లో వారిని భద్రంగా నిల్వ చేయాలని తెలిపారు. శ్రీభవాని శంకర్ ఇండస్ట్రీస్ వద్ద మిల్లర్లతో మాట్లాడిన కలెక్టర్ అదనపు నిల్వస్థలాన్ని తక్షణసిద్ధం చేయాలని సూచించారు. తద్వారా మరింత వరి మిల్లుకు చేరే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలించేందుకు తమ ప్రైవేట్ లారీలను కూడా వినియోగించాలని ఆదేశించారు. అదేవిధంగా వరి ధాన్యం నిల్వలకోసంఅదనపుస్థలాలను గుర్తించాలనిఅధికారులకుకలెక్టర్ సూచించారు.

## అధికారులు ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి

### అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ

**అచ్చంపేట,మే,27 ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలోని ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని విధి నిర్వహణలో అధికారులు సమయపాలన పాటించాలని ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మురళి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారం మౌలిక వసతుల మెరుగుదలపై ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల మరమ్మతులు, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగాప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులుసమన్వయంతో పనిచేయాలని ఆదేశంచారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళి, టౌన్ ప్లానింగ్ అధికారు, వార్డు ఆఫీసర్లు, పట్టణ పేదరిక నిర్మూలన సిబ్బంది, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

**పెబ్బేరు, మే 27 ప్రభాతవార్త:** నేటి నుండి వారం రోజులపాటు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ప్రారంభిస్తున్నట్లు బూజల సోమమ్మ రంగారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఖగేందర్ రెడ్డిబుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలో శంకర నేత్రాలయ హైదరాబాద్, చెన్నై, వారిచే నిపుణులైన కంటి వైద్యులు వారం రోజులపాటు శస్త్ర చికిత్సలు. కంటిపొర చికిత్సలు ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. వచ్చేనెల జూన్ మూడో తారీకు వరకు వివిధ రకాలైన చికిత్సలు ఉచితంగా చేస్తున్నట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహించే మొబైల్ ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉన్నట్లు వారు చెప్పారు. చికిత్సలు చేయించుకునేవారికి మధ్యాహ్నం భోజనం వసతి కల్పిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నంఒంటిగంట వరకు చికిత్సలు చేస్తారు.రేపేరుమండలంలోని గ్రామాలతో పాటు వివిధ మండలా లలోని కంటికి సంబంధించిన సమస్యలు ఉన్నవారు ఉచితంగా సేవలను అందుకోవాలని వారు చెప్పారు.మీకు సంబంధించిన ఫోన్ నెంబర్లు 9133776099 99496 92811. 8074734880 సంప్రదించాలని వారు కోరారు.

## ఎమ్మెల్యే దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

### కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి

**దేవరకద్ర, మే 27 ప్రభాతవార్త:** దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి,కవిత దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసానికి వెళ్లిన మండల అధ్యక్షులు శాలువా, పుష్పగుచ్ఛంఅందజేసి, ఎమ్మెల్యేదంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండి, ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

## నీటి గుంత పక్కనే మందు డబ్బాలు!



**కృష్ణ, మే 27 ప్రభాతవార్త :** పొలాలకు వాడే పురుగు మందుల డబ్బాలను ఆలంపల్లి గ్రామ శివారులో నీటి గుంత పక్కన పడేసిన ఘటన స్థానికులను ఆందోళన కలిగించింది.రోడ్డు పక్కనే నీటి గుంత ఉండటంతో పశువులు, పక్షులు, ఇతర జంతువులు అక్కడికి నీరు తాగడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విషపూరిత అవశేషాలు కలిసిన నీటిని తాగితే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఈ విషపూరిత వ్యర్థాల వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడే ప్రమాదం కూడా ఉందని వారు పేర్కొన్నారు. బాధ్యతారహితంగా నివాస ప్రాంతాలు, నీటి వనరుల సమీపంలో ఇలాంటి ప్రమాదకర రసాయన వ్యర్థాలను పడేసిన వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అక్కడ పడేసిన పురుగుమందుల డబ్బాలను తొలగించి, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## త్యాగనిరతికి ప్రతీక 'బక్రీద్'

### -బక్రీద్ పండుగ నేడు

**భూత్పూర్,మే 27,ప్రభాతవార్త:** ముస్లింలు పవిత్రంగా జరిపే రెండు ప్రధాన పండుగలలో బక్రీద్ ఒకటి.ఈ పండుగను ముస్లింలు ఈద్-ఉల్-అదా, ఈద్-ఉల్-జుహా.ఈద్-ఉల్-హిజా అని పిలుస్తారు.అరబిక్ క్యాలెండర్‌లో పన్నెండో నెల పదో రోజు ముస్లీంలు ఈ బక్రీద్ పండుగను జరుపుతారు.ఈ పండుగను ఓ భక్తుని త్యాగానికి ప్రతీక-నిదర్శనం,బలిదానాల పండుగ అని చెప్పడంలో పలు కథనాలున్నాయి.వేల సంవత్సరాల క్రితం ప్రవక్త ఇబ్రహీం దంపతులకు చాలా ఏళ్ల వరకు సంతానం లేదు.ఇబ్రహీంకు ఎనభై ఏళ్ల వరకు పిల్లలు కలుగకపోవడంతో అల్లాహ్ మొహ్మద్ ప్రవక్త దయ వల్ల ఇబ్రహీంకు ఓ కుమారుడు కల్గుతాడు.లేక లేక కల్గిన కుమారునికి ఇస్మాయిల్ అనే పేరు పెట్టారు.అల్లాహ్(దేవుడు) ఇబ్రహీంనుపరీక్షింప తలచి వారి ముద్దుల కుమారుని బలి ఇవ్వాలని కోరతాడట.ఇందుకు ఏ మాత్రం సంకోచింపని ఇబ్రహీం అల్లాహ్ కోరిన తక్షణమే తన కుమారుని బలి ఇచ్చేందుకు సిద్ధమౌతాడట.తన కుమారుని అల్లాహ్ బలికోరుతున్నాడని తన భార్యకు,కుమారునికి ఈ విషయం తెలుపగా,అల్లాహ్‌యే కోరినప్పుడు అంతకన్నా భాగ్యమేముందని వారు తలచి తాము అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు ఇస్మాయిల్‌ను అల్లాహ్‌కు బలిఇచ్చేందుకు దంపతులుసిద్ధపడతారు.ఈ విషయమై ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్‌కు చెప్పగా,అల్లాహ్ కోసం తాను ప్రాణత్యాగానికి సిద్ధమని తన తండ్రి ఇబ్రహీంకు చెబుతాడట.ఇబ్రహీం అల్లాహ్ కోరిక మేరకు తన కుమారుడు ఇస్మాయిల్‌ను బలి ఇచ్చేందుకు మెద్దుపై తన కుమారుడు ఇస్మాయిల్ మెడను ఉంచి పెద్ద కత్తితో ఇస్మాయిల్‌ను నరికేందుకు కత్తిని పైకెత్తగా,అల్లాహ్ ఇస్మాయిల్ స్థానంలో ఓ పొటేలును ఉంచుతాడట.ఇదంతా భగవంతుడి(అల్లాహ్) పరీక్ష అని తెలిసి ఇబ్రహీం మిక్కిలి సంతసించి నాటి నుంచి బక్రీద్ పండుగ రోజు తన కుమారుని బలికి బదులు పొటేలును బలి ఇచ్చి ఇబ్రహీం అల్లాహ్(దేవుడి) పట్ల తనఅచంచల విశ్వాసం,భక్తిని చాటుతూ బక్రీద్‌పండుగను నిర్వహిస్తున్నారు.బక్రీద్ పండుగ రోజు మేకలు,గొర్రెలు, పొటేళ్లనుముస్లింలుఅల్లాహ్(దేవుడి)కి బలిస్తారు.పొటేలు కోసి మూడు భాగాలు చేసి ఇందులో ఒకభాగం తమ కుటుంబ సభ్యుల కోసం,రెండో భాగం స్నేహితులు,బంధువుల కోసం,మూడో భాగం నిరుపేదలకు పంచిపెడతారట.ఇలా బక్రీద్ అంటేనే బక్రీ-ఈద్ అని సాధారణంగా చెప్పబడుతుంటోంది.ఈ బక్రీద్ పండుగంటేనే త్యాగం,భక్తి,విశ్వాసానికి ప్రతీకగా చెబుతారు.

# తడిసిన ప్రతి గింజలు కొనుగోలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని వారు ఎద్దేవా చేశారు. బొద్దికంల కంటే డేంజర్ కాంగ్రెస్ పార్టీ అని రైతులకు అందించాల్సిన రైతుబంధు పథకాన్ని నిర్వీర్యం చేసి దఫలవారీగా అందించడంతో రైతన్న పంట సాగు చేసుకోవడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. కెసిఆర్ బహిరంగ సభ పెడితే కానీ రాష్ట్ర ముఖ్యమంత్రికి రైతులకు రైతుబంధు వేయాలని గుర్తుకు రాలేదా అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత పాలనకు స్వస్తి చెబుతామని, అధికారులు, రైస్ మిల్లర్లు, కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కై వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వారు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత వంగూరుకు చేసిందేమి లేదని, పాలమూరు జిల్లాను పట్టించుకున్న పాపాన పోలేదని పేర్కొన్నారు. ఇసుక లారీల మీద ఉన్న శ్రద్ధ రైతులు పాండుంచిన పంటల కొనుగోలు మీద ఎందుకు చూపడం లేదని అయన ప్రశ్నించారు. పంటలు పండించుకోవడానికి యూరియా అందుంచలేదని, ఉమ్మడి పాలమూరు జిల్లాకు చేసింది ఏమి లేదు కానీ కొండారెడ్డిపల్లికి మాత్రమే కొన్నిఅభివృద్ధి పనులు చేపటాన్టరని, మండలంలోని మిగత గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టకపోవడంలో అంతార్యమేమిటని వారు ప్రశ్నించారు. జిల్లాలో ఇసుక లారీలను బందు చేయాలని, రైతులు పండించిన పంట కొనుగోలు చేసేందుకు లారీలను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ నాయకులు రైతుల కల్లాల కాడ ఉండాలని, రైతులు పడుతున్న కష్టాలను తెలుసుకొని రైతు పక్షాన నిలబడి ధాన్యాన్ని విక్రయించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి రైతన్నకు భరోసా కల్పించేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. వంగూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు మహాధర్నా కార్యక్రమానికి భారీగా పోలీసులను మొహరించడంలో ఆంతర్యం ఏమిటంటే ఆయన ప్రశ్నించారు. గత కొద్ది రోజుల క్రితం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి మరణ వార్త తెలిసిందని, మహా ధర్నాకు వచ్చిన నాయకులంతా సాయి రెడ్డి ఇంటికి చేరుకుంటారని భయంతో పోలీసులను భారీగా తరలించి కొండారెడ్డిపల్లికి పోకుండా బార్కెట్లను ఏర్పాటు చేశారని అంత భయం ఎందుకని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బిఆర్ఎస్ నాయకులకు స్వేచ్ఛ లేదని అక్రమాలు జరుగుతుంటే ప్రశ్నిస్తే బిఆర్ఎస్ నాయకులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి లారీలకు పని చెప్పి వారిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యమాన్ని ఆయన ప్రశ్నించారు. రానున్న రోజుల్లో ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధమవుతామని జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించే హక్కు లేదా అని రైతుల పక్షాన నిలబడి మాట్లాడితే శిక్షలు విధిస్తారని ఆయన మండిపడ్డారు. డిఎల్ఐ కెఎల్ఐ కాల్వల నిర్మాణంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు నేటికీ కూడా నష్టపరిహారం ఎందుకు అందించడం లేదని రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారు తప్ప రైతులకు అందించాల్సిన సదుపాయాలను అందించడంలో విఫలమయ్యారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వంగూరు మండల మాజీ అధ్యక్షులు నరేందర్ రావు, గణేష్ రావు, మంద రాజేందర్ రెడ్డి, సర్పంచ్‌లు శ్రీపతిరావు, రామ్ భీష్మ, ఉప సర్పంచ్ బండపల్లి భాస్కర్, నాయకులు పుల్ల యాదవ్, ఎల్ల గౌడ్, ప్రవీణ్ రెడ్డి, అంకు సురేందర్, అంజి, నరసింహారెడ్డి, పగిళ్ల సత్యం, మురళి, సుమన్ పాల్గొన్నారు.

# పంట అవశేషాలు కాల్చితే జరిమానా

- రూ. 5 నుంచి 25 వేల వరకు ఫైన్
- రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది
- గాలి కాలుష్యంతో ఆరోగ్యం పై ప్రభావం
- మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకటేష్



పంట అవశేషాలను కాల్చివేస్తున్న దృశ్యం (ఫైల్)



మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకటేష్

**మహబూబ్‌నగర్, మే 27 ప్రభాతవార్త :** పంట కోత అనంతరం పొలాల్లో మిగిలిన వరి/ఇతర పంట అవశేషాలను కాల్చివేయడం వలన పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు నేల సారవంతం తగ్గిపోతుందని జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గాలి కాలుష్యం కారణంగా ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించి భూమి సేంద్రీయ కార్బన్ శాతం తగ్గిపోతుందని తెలిపారు. దీనివల్ల భవిష్యత్తులో పంట దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉందని, అందువల్ల రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వాటిని నేలలో కలిపి సేంద్రీయ ఎరువులుగా వినియోగించుకోవాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. అవసరమైతే రోటావేటర్, శ్రెడర్ వంటి యంత్రాలను ఉపయోగించుకోవచ్చని, తెలంగాణ ప్రభుత్వంపర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ఉత్తర్వుల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో చెత్త/వ్యర్థాలను బహిరంగంగా కాల్చడాన్ని పూర్తిగా నిషేధిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. బహిరంగంగా చెత్త కాల్చడం నిషేధం అని భూములపై, డంపింగ్ యార్డులలో లేదా ఇతర ప్రదేశాల్లో చెత్తను కాల్చడం పూర్తిగా నిషేధించబడింది. జరిమానాలు సాధారణంగా చెత్త కాల్చితే: రూ.5,000/భారీ స్థాయిలో చెత్త కాల్చితే: రూ.25,000/ప్రజలు లేదా ప్రైవేట్ సంస్థలు చెత్త కాల్చినప్పుడు జరిమానా విధించే అధికారం సంబంధిత మున్సిపాలిటీ/ గ్రామ పంచాయతీకి ఉంటుందని తెలిపారు. మున్సిపాలిటీలు లేదా గ్రామపంచాయతీలు చెత్త కాల్చినప్పుడు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్టబుల్ బర్నింగ్ చేయకుండా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జిల్లా వ్యవసాయ శాఖ రైతులను కోరుతోందని జిల్లా వ్యవసాయ అధికారి ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## త్వరలోనే కొల్లాపూర్‌లో హార్టికల్చర్,పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం

### స్థలాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్,మే 27,ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలో హార్టికల్చర్,పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణాల పనులు త్వరలోనే ప్రారంభం కానున్నట్లు పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం పట్టణ శివారులోని వరదెల పరిధిలో భూములను పరిశీలించారు. వరదెల శివారులో సర్వే నంబర్ 56లోఉన్న సుమారు 104.19 ఎకరాల ప్రభుత్వ భూమిని మంత్రి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి ఈ భూమి అనుకూలత, మౌలిక వసతుల కల్పన, రవాణా సౌకర్యాలు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. కళాశాల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.అదే సమయంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీపైనా మంత్రి దృష్టి సారించారు. హార్టికల్చర్ పాలిటెక్నిక్‌కు అవసరమైన భూమిని కేటాయించిన అనంతరం మిగిలిన విస్తీర్ణంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి ఉన్న అవకాశాలను చర్చించారు. ప్రభుత్వ భూమిని సద్వినియోగం చేస్తూ విద్యార్థులకు విద్యావకాశాలు, పేదలకు నివాస స్థలాలు కల్పించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఏదుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా సుఖేందర్ రెడ్డి

**రేవల్లి, మే 27 ప్రభాతవార్త:** రేవల్లి మండలం కేంద్రానికి చెందిన సుఖేందర్ రెడ్డి ఏదుల మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియామకం అయ్యారు. ఆయన కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్న క్రమంలో మండల అధ్యక్షుడిగా టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ మే 11న జారీ చేసిన ఉత్తర్వులో ఆయన ప్రకటించారు. అధ్యక్షుడు నియామకంపై సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి, ఎమ్మెల్యే మెగారెడ్డి, చిన్నారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన వారి పైన నమ్మకంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మండల అధ్యక్షుడు సుఖేందర్ రెడ్డి తెలిపారు.

## బక్రీద్ వేడుకలకు పటిష్ఠ భద్రత: ఎస్ఐ రమాదేవి

**ఊర్కొండ, మే 27 ప్రభాతవార్త:** బక్రీద్ పండుగను ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో, సోదరభావంతో జరుపుకోవాలని ఎస్ఐ రమాదేవి సూచించారు. పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పండుగ నేపథ్యంలో ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా ఎవరైనా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశామని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. పండుగ వేళ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆమె కోరారు.

## గోవుల అక్రమ రవాణకు చెక్

### చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టమైన భద్రత

**మహబూబ్‌నగర్ క్రైమ్, మే 27 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాలమేరకు మహబూబ్‌నగర్ వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ అప్పయ్య కోయిల కొండ ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేశారు. బక్రీద్‌పండుగ సందర్భంగా గోవులఅక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ఈచెక్‌పోస్ట్ వద్ద వాహనాలతనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని చెక్ పోస్ట్ నందువిధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. అనుమానాస్పద వాహనాలను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోశాంతి భద్రతల పరిరక్షణతోపాటు అక్రమరవాణా నివారణకు పోలీస్ శాఖ, పశుసంవర్ధక శాఖ, రెవెన్యూ శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయనితెలిపారు.చెక్‌పోస్ట్ వద్ద పశుసంవర్ధకశాఖ సిబ్బంది, రెవెన్యూ శాఖఅధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.





## పెద్దమందడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొమ్ము వెంకటస్వామి

**పెద్దమందడి, మే 27 ప్రభాతవార్త :** పెద్దమందడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగాసీనియర్ నాయకుడు కుమ్మడు వెంకటస్వామి నియమితులయ్యారు.స్థానిక శాసనసభ్యులు తుడి మేగా రెడ్డి నియామకాన్ని ప్రకటించారు. దశాబ్దాలుగా పార్టీ జెండాను ఎప్పటికప్పుడు నిలబెట్టిన వెంకటస్వామి అనుభవాన్ని గుర్తిస్తూ ఆయనకు మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం సీనియర్ కార్యకర్తలు గౌరవించే విధానానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. పార్టీ సిద్ధాంతాలు కార్యకర్తల కష్టసుఖాలు క్షుణ్ణంగా తెలిసిన నాయకుడు వెంకటస్వామి నిత్యత్వంలో పెద్దమందడి మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని ప్రతి గ్రామంలో పార్టీ పూర్వవైభవం తిరిగి వస్తుందని కార్యకర్తలు భీమా వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అర్ధరాత్రి భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఉదయం తడిసిన ధాన్యాన్ని ఆరబోయలేక, తూకం చేసిన సంచులను నీటిలోంచి తీసి ఆంబెట్టలేక రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణానాతీతం. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఏ రైతును పలుకరించినా ధాన్యం తెచ్చి కొనుగోలు తూకం పూర్తి కాలేదని చెప్పడం కనిపించింది.రోజు అధికారులు సందర్శించి కొనుగోలు చేయాలని చెబుతారేగాని ఎక్కడికి తరలించాలనే ముందుచూపు లేక తాము నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం తడిసిన తర్వాత అధికారులు వచ్చి మార్కెట్ యార్డులో ఉన్న షెడ్డులోకి తరలిస్తామని చెబుతున్నారు. ఇదే పని నాలుగు రోజుల ముందు చేసి ఉంటే ధాన్యం తడిసేది కాదని అంటున్నారు.

## శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా విష్ణు ముదిరాజ్

**శ్రీరంగాపూర్, మే27 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన విష్ణు ముదిరాజు శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగింది. విష్ణు ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గత 30 సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నానని దీనిని గుర్తించి నన్ను మండల అధ్యక్షులుగాఅవకాశం కలిగించినందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు, వనపర్తి శాసనసభ్యులు మెగారెడ్డికి వనపర్తి జిల్లా అధ్యక్షులు శివసేనారెడ్డికి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీరంగాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తెలియజేస్తూ ఈ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే మెగా రెడ్డిని పార్టీ కార్యాలయంలో కలవడం జరిగింది. ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్నికైన విష్ణు ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీని మరింత బలోపేతంగాచేయడానికి ఎల్లవేళలా కృషి చేయాలని తెలియజేశారు. శ్రీరంగాపూర్ మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మామిడి తోటలో సంపు వద్ద పంచనామా నిర్వహిస్తున్న పోలీసులు

## ముగ్గురిని చంపి..తాను ఉరేసుకొని..

(మొదటి పేజీ తరువాయి)

నుండి అప్పుల వారి బాధలు ఎక్కువయ్యాయని వాళ్ళు తనను బూతు మాటలతో వేధిస్తున్నారని నేను ఉరి వేసుకొని చనిపోతున్నానని చెప్పి ఫోన్ పెట్టేశాడు. దీంతో తన బావమరిది బంధువులకు సమాచారం ఇచ్చి వెంటనే బయలుదేరారు. రాత్రంతా భారీ వర్షం కురుస్తుండటంతో సలకలాపూర్ గ్రామానికి తెల్లవారుజామున 6గంటలకు చేరుకున్నారు. అప్పటికే తన బావమరిది తన నివాసం ఉంటున్న రేకులషెడ్డులో ఉరేసుకొని చనిపోయాడు వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని డిఎస్పి గిరిధర్ ఆధ్వర్యంలో సిఐ రాంబాబు ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసుకొని పంచ నామ నిర్వహించారు అనంతరం శవాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వడ్డీ వ్యాపారులు ఇబ్బందులకు గురి చేస్తే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి. డీఎస్పీ గిరిధర్ అప్పులు ఇచ్చిన వారు ఎవరైనా వడ్డీ వ్యాపారులు ఇబ్బందులకు గురి చేస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తాము రుణం తీసుకున్న వారిని విచారణ చేసి అన్ని రకాలుగా ఆదుకుంటామని క్షణికావేశంలో తమతో పాటు తమ కుటుంబాన్ని విగత జీవులుగా చేసి పిల్లల భవిష్యత్తు పాడు చేయవద్దని చెప్పారు. గంగల నర్సింహులు కుటుంబం ఆత్మహత్య విషయంలో అప్పులు ఇచ్చిన వారి ప్రమేయం ఉన్నదని తెలుస్తోందని దీనికి సంబంధించిన మృతి చెందిన వ్యక్తివాయిస్ రికార్డు కూడా తమదగ్గర ఉందని విచారుల జరిపి చట్టపరంగా దోషులను తేరితే వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకుంటామన్నారు.



కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న విప్ యెన్నం

## 2500 మంది ఇండ్లలో 'కళ్యాణ' కాంతులు

(మొదటి పేజీ తరువాయి)

బలపరచి, స్వయం సమృద్ధి సాధించేలా చేయడం మా ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. మహిళల ఆశీర్వాదం, ప్రజల మద్దతు తమ ముఖ్యమంత్రికి,కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉంటుందనిఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్‌రెడ్డి, కార్పొరేటర్లు భానుచందర్, కిషన్‌నాయక్, అనుప ఆంజనేయులు, తాహేర్, ఫయాజ్, శేఖర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, నాయకులు రాములు యాదవ్, టంకర కృష్ణయ్య యాదవ్, లీడర్ రఘు, జాజి మొగ్గ నర్సింహులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

చిన్నారులకు మంజూరైన యూనిఫారం లను చిన్నారులకు అందజేశారు. అనంతరం డిఆర్డిఓ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే సందర్శించారు. వారు చేసిన ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతైనా సహాయ సహకారుల అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వనపర్తి అడిషనల్ కలెక్టర్ కిమ్యానాయక్, డిఆర్డిఓ ఉమాదేవి, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్,జిల్లా సమైక్య అధ్యక్షురాలు ఇందిర,మండల సమాఖ్య అధ్యక్షురాలు సంధ్యారాణి,బిడబ్ల్యుఓ సుధారాణి, పట్టణ కౌన్సిలర్లు, ఏపిఎంలు, సిసిలు, విఓలు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ప్రయోజనాలే లక్ష్యం


(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో ఉండాలని తెలిపారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రైతులకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో అధికారులు, మిల్లర్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రైతులకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమావేశంలో అదనపు కలెక్టర్అమరేందర్‌తో పాటు సివిల్ సప్లై, వ్యవసాయ, రవాణా, రెవిన్యూ శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బోనస్ అంటే బోగస్

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం గట్టిగాడుపల్లి లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా మాజీ మంత్రికిఆలయ పూజారులు గ్రామపెద్దలు వేదమంత్రాల తో స్వాగతం పలికి మాజీ మంత్రిని శాలువాలు పూలమాలతో సత్కరించారు. మాజీ మంత్రి వెంబడి తాజా మాజీ ఎంపీపీ కృష్ణనాయక్,మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, మన్నెంగౌడ్, పులిందర్ రెడ్డి, పీనా నాయక్, ప్రతాప్,శివ లక్ష్మణ్, రైతులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



**పెబ్బేరు,మే 27 ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొన లేక తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మాజి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కల్లాలలో ఉన్న వడ్లు తడిసి ముద్దయ్యాయి. ప్రభుత్వం రైతు భరోసా కల్పించకపోయినప్పటికీ రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనలేక చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. బుధవారం పెబ్బేరు మండలంలోని గుమ్మడం, పాత సుగూరు, రంగాపురం, పెబ్బేరు మార్కెట్ యార్డులోని ధాన్యాన్ని పరిశీలించారు. కంటతడి పెట్టుకుంటున్న మహిళా రైతులని ఓదార్చారు. అధైర్యపడొద్దు అండగా ఉంటానని ఆయన ధైర్యం చెప్పారు. సకాలంలో యూరియా లేక కరెంటు సరఫరా లేక రైతులు శ్రమించి పండించిన పంటలను కొనుగోలు లేక పడిగావులు కాస్తున్నా రని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ధాన్యాన్ని కొనాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వనం రాములు, కదస్వామి దిలీప్ రెడ్డి, వెంకటేష్,జగన్నాథ నాయుడు, రాజశేఖర్, కృష్ణారెడ్డి,ఎద్దుల సాయి కుమార్ ఎల్లారెడ్డి, గోవింద నాయుడు ప్రజాప్రతినిధులు ఉన్నారు.



రైతుకు ధైర్యం చెబుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి